## PART-II
## LANGUAGE I - TELUGU

**BOOKLET A**

**31-35** కింది గద్యాన్ని చదివి **31** నుండి **35** వరకు ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

రోడ్డు అనేది తెలుగువాళ్లు అప్రయత్నంగా వాడే **1** ....... మాటల్లో ఒకటి. మనకి పబ్లీగ్గా తెచ్చి పడేసిన పదార్థాల్లో రోడ్డు కూడా ఉంది. సాధారణంగా శకటాలు కూడా వెళ్లడానికి వీలుండి, రంగుమారి ఉన్నప్పుడు మాత్రమే, ఏదన్నా మార్గాన్ని రోడ్డు అంటారు. రోడ్డును గురించిన పుస్తకాలు తెలుగులో లేవు. రోడ్డులాంటి అధమ విషయం గురించి రాస్తే, కావ్యంకూడా నీచం అయిపోవచ్చు గదా అనే **2** ........ చొప్పున సమర్థులు దాన్ని వొదిలేసి ఉంటారు. కాని, ఆ సంగతి తెలియక పోవడం వల్ల గావును, అన్యభాషల్లో వాళ్లు రోడ్డును గురించి వందలాదిగా పుస్తకాలు ప్రచురించారు. మానవోపయోగ కరంగా ఉండే వృత్తాంతాలు ఏవైనా సరే గ్రంథస్థం అయినప్పుడు, పండితులు దుర్ముహూర్తం లేకుండా ముసుగుని క్షమించి పారెయ్యడం మంచిది. నేలబారు రచన మాత్రం చేయ గల అస్మదాదులకి రోడ్డు సరిపడ్డ విషయం. ఏమంటే ఇందులో నేలవిడిచి సాము అవసరం లేదు. చాలా పూర్వకాలంలోనే మనుష్యులు నడవడానికీ, గుర్రపు దళాలు వెళ్లడానికీ కూడా, అనేక దేశాల్లో శాశ్వత మార్గాలు ఉండి ఉన్నట్టు తెలిసినా, రోడ్డు అనేమాట పుటె ఆట్టే కాలం కాలేదు. 1736 లో పార్లమెంటు సభకి ఓ ప్రభువు తనబండి మీదా వెడుతూండగా, అప్పటి లండన్ బురద వీథుల్లో ఒక చోట ఉన్న ఊబిలో ఆయన బండీ యావత్తు దిగబడి ఊరుకుందట. ఈ రెండు వందల ఏళ్లలోనూ, ఇతర దేశాల్లో జనం రోడ్లని గురించి చేసిన ఆలోచనా, చూపెట్టిన ఆ చరణా సాధించిన అభివృద్ధీ మనకి తెలుస్తూన్నప్పుడు, అందరూ రోడ్డును గురించి **3** ............ రేగేటట్లు ప్రచారం చేసుగుని కాంగ్రేసులు కూడా జరుపుతూన్నప్పుడు, రోడ్డు అనేవిషయాన్ని మనం కొట్టి పారెయ్యడానికి వీల్లేదు. అసలు అనుక్షణం కాళ్లకి చుట్టుగుని ఉండే విషయాన్ని, పారెయ్యడం శక్యమూ కాదు, శౌర్యమూ కాదు.

**31.** ఈ గద్యంలోని మొదటి ఖాళీలో సరయిన మాట
(1) తెలుగు
(2) ఫ్రెంచి
(3) ఇంగ్లీషు
(4) సంస్కృతం

**32.** ఈ గద్యంలోని రెండవ ఖాళీలో సరయిన మాట
(1) సాహసం
(2) భీతి
(3) సంతోషం
(4) దుఃఖం

**33.** ఈ గద్యంలోని మూడవ ఖాళీలో సరయిన మాట
(1) జబ్బు
(2) ధూసరం
(3) పౌరుషం
(4) దుమ్ము

**34.** ఈ గద్యంలో వాడిన జాతీయం
(1) అధమ విషయం
(2) దుర్ముహూర్తం
(3) నేలవిడిచిసాము
(4) యావత్తూ

**35.** సమర్థులు రోడ్డు గురించి రాయకపోవడానికి కారణం
(1) రోడ్డులాంటి ఉత్తమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా నీచం అయిపోతుంది
(2) రోడ్డులాంటి అధమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా ఉత్తమం అయిపోతుంది
(3) రోడ్డులాంటి ఉత్తమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా ఉత్తమం అయిపోతుంది
(4) రోడ్డులాంటి అధమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా నీచం అయిపోతుంది

**36** నుండి **40** వరకు ప్రశ్నలకు కింది పద్యాన్ని చదివి సమాధానాలు గుర్తించండి.

సరిబేసైరిపుడేళ భాస్కరులు భాషానాథ పుత్రావసుం
ధర నందొక్కడు మంత్రియయ్యె వినుకొండన్ రామయామాత్య భా
స్కరుడో ఔనయితే సహస్ర కరశాఖ ల్లేవవే ఉన్నవే
తిరమైదానము చేయుచో రిపుల హేతిన్ వ్రేయుచో వ్రాయుచో

**36.** సరిసంఖ్యలో ఉన్న భాస్కరులు బేసి సంఖ్యకు మారడానికి కారణం

(1) ఒక భాస్కరుడు భూమి పై మంత్రి అయ్యాడు

(2) రామయా మాత్యుడు ఆకాశంలో మరొక భాస్కరుడయ్యాడు

(3) ఒక భాస్కరుడు భూమి పై రామయా మాత్యుడు గా జన్మించాడు

(4) పన్నెండుగురు భాస్కరులు పదముగ్గురయ్యారు.

**37.** రామయామాత్య భాస్కరుడు భాస్కరుడు కాడన్న అనుమానానికి కారణం

(1) దుర్నిరీక్ష్యంగా ప్రకాశించడం లేదు

(2) వేయి తలలు లేవు

(3) వేయి కళ్ళు లేవు

(4) వేయి చేతుల్లేవు

**38.** 'రిపుల హేతిన్ వ్రేయుచో' అన్న వాక్యంలో హేతి అన్నమాటకు అర్థం

(1) గద

(2) ఖడ్గం

(3) శూలం

(4) పరశువు

**39.** ఈ పద్య వృత్తం

(1) శార్దూలం

(2) చంపకమాల

(3) మత్తేభం

(4) ఉత్పలమాల

**40.** ఈ పద్యంలో యతిమైత్రి ఈ అక్షరాలకు

(1) స–షా, ంధ–ండ, స్క–ఖ, తి–తి

(2) స–భా, ధ–కొ, స్క–శా, తి–హే

(3) స–స్క, ధ–య్యె, స్క–స్ర, తి–రి

(4) స–భ, ధ–య, స్క–హ, తి–చో

41. గురజాడ 'కన్యాశుల్కం', 'దిద్దుబాటు' ఈ ప్రక్రియలకు చెందిన రచనలు

(1) కావ్యం, నాటకం

(2) కథానిక, నవల

(3) నవల, నాటకం

(4) నాటకం, కథానిక

42. 'ఉభయకవి మిత్రుడు' అన్న బిరుదం ఉన్న కవి

(1) నన్నయ భట్టు

(2) తిక్కన సోమయాజి

(3) ఎర్రాప్రెగ్గడ

(4) వేములవాడ భీమకవి

43. 'గ్లాసు పగిలింది' అనే వాక్యంలోని క్రియ

(1) అసమాపక క్రియ

(2) అకర్మక క్రియ

(3) సకర్మక క్రియ

(4) చేదర్థక క్రియ

44. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా చాలామందికి పారతంత్ర్యం పోలేదు' అన్న వాక్యంలోని అసమాపక క్రియ

(1) శత్రర్థక క్రియ

(2) ఆనంతర్యార్థక క్రియ

(3) అప్యర్థక క్రియ

(4) క్త్వార్థక క్రియ

45. 'రేపు పరీక్ష జరగ వచ్చు' అన్న వాక్యం

(1) అనుమత్యర్థక వాక్యం

(2) నిషేధార్థక వాక్యం

(3) నిశ్చయార్థక వాక్యం

(4) సంభావనార్థక వాక్యం

46. 'రవి తన పనేదో తాను చేసుకుంటానన్నాడు' అన్న వాక్యం

(1) ప్రత్యక్ష వాక్యం

(2) పరోక్ష వాక్యం

(3) కర్మణి వాక్యం

(4) క్రియా రహిత వాక్యం

47. వర్ణమాల ప్రకారం సరయిన వరుస

(1) చ, క, ట, త, ప

(2) క, ట, త, ప, చ

(3) క, త, ట, చ, ప

(4) క, చ, ట, త, ప

48. 'కొలకులు' అన్న బహువచన పదానికి ఏకవచన రూపం

(1) కొలకు

(2) కొలను

(3) కొలికి

(4) కొలక

49. సరయిన వర్ణక్రమం

(1) అస్థ వ్యస్థం

(2) అస్త వ్యస్థం

(3) అస్థ వ్యస్తం

(4) అస్తవ్యస్తం

50. ద్రుత ప్రకృతికం కాని మాట

(1) కంటె

(2) బాలుడు

(3) నేను

(4) తాను

51. 'సూది' అన్న మాటకు ఇంజెక్షన్ అనే అర్థం ఏర్పడింది. ఇక్కడ జరిగిన అర్థ పరిణామం

(1) లక్ష్యార్థ సిద్ధి

(2) అర్థ సంకోచం

(3) అర్థవ్యాకోచం

(4) అర్థాపకర్ష

52. సర్పం అన్న మాటకు సరయిన పర్యాయ పదాలు

(1) పాము, భుజగం, లూత

(2) ఆశీవిషం, విషధరం, కాకోదరం

(3) పన్నగం, ఉరగం, మెకం

(4) కురంగం, సారంగం, భుజంగమం

53. ఆకాశపురాణం అనే జాతీయానికి అర్థం

(1) అష్టాదశ పురాణాలలో ఒకటి

(2) అష్టాదశ ఉపపురాణాలలో ఒకటి

(3) అర్థం పర్థం లేని ఊక దంపుడు ప్రసంగం

(4) ఆకాశాన్ని గురించి చెప్పే గ్రంథం

54. క్రియారహితం కాని వాక్యం

(1) గిరిజనులు అమాయికులు

(2) సముద్రపులోతు అనంతం

(3) ఊబిలో దిగకూడదు

(4) కుచేలుడు శ్రీకృష్ణుని స్నేహితుడు

55. పుస్తక నిధి నిర్వహణలో ఉపాధ్యాయుడు పాటించవలసిన మెలకువల్లో ఒకటి

(1) కొన్న ప్రతి పుస్తకాన్ని అలమరలో దాచి ఉంచాలి

(2) పుస్తక ప్రచురణ సంస్థల నుండి కాటలాగులు తెప్పించుకోవాలి

(3) విద్యార్థులందరికీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

(4) కవుల నుండి రచయితల నుండి ఉచిత ప్రతులు పొందాలి

56. రాజకీయ, సాంస్కృతిక కారణాల వల్ల ఒక భాష ఇతరభాషలపై ప్రభావం చూపుతుంది అనడానికి ఉదాహరణ.

(1) తెలంగాణా ప్రాంతంలో ఆంగ్ల ప్రభావం

(2) ప్రాచీన తెలుగు సాహిత్యం పై సంస్కృత ప్రభావం

(3) ఆధునిక ఆంగ్ల సాహిత్యం పై తెలుగు ప్రభావం

(4) సర్కారు జిల్లాల్లో ఉర్దూ ప్రభావం

57. తరగతి గదిలో ఉక్త లేఖనం చేయించే టప్పుడు ఉపాధ్యాయుడు జాగ్రత్త వహించవలసిన అంశం

(1) విద్యార్థులు రాసి ఊకొట్టిన తర్వాతనే మరో పదం చెప్పాలి

(2) విద్యార్థులు రాయడానికి వీలుగా పదాలను అనేకసార్లు పునరుక్తం చేయాలి

(3) విరామ చిహ్నాలు ఎక్కడ పెట్టాలో చెప్పాలి

(4) ఎక్కువ మంది విద్యార్థులు చేసిన దోషాలను సవరించడం కాని, నిర్దుష్ట రూపాలను నల్లబల్ల పై రాయడం కాని చేయాలి

58. 6 వ తరగతి తెలుగు వాచకంలో అల్లూరి సీతారామ రాజు పాఠాన్ని బోధించేటప్పుడు ప్రాజెక్టు పనిగా ఇవ్వదగిన అంశం

(1) వివిధ బుర్ర కథల సేకరణ

(2) అల్లూరి సీతారామ రాజు ఆత్మకథ సేకరణ

(3) వివిధ కథా పుస్తకాలు పఠించడం

(4) అల్లూరి సీతారామ రాజు పై వ్యాస రచన పోటి నిర్వహించడం

59. బహుళ తరగతి బోధనలో విద్యార్థులందరు నిర్దేశించిన అభ్యసన ప్రమాణాలు సాధించడంతో పాటు తమ అభ్యసన లోపాలను గుర్తించడానికి వీలుగా ఉపాధ్యాయుడు అనుసరించవలసిన పద్ధతి

(1) మానిటర్ సహాయంతో బోధన

(2) జట్టు కృత్యాల నిర్వహణ

(3) సమ వయస్కుల బోధన

(4) స్వయం అభ్యసన పద్ధతి

60. విరియాల కామసాని గూడూరు శాసనంలోని వృత్తాలు

(1) మూడు చంపకమాలలు, రెండు ఉత్పల మాలలు

(2) మూడు ఉత్పల మాలలు, రెండు మత్తేభాలు

(3) మూడు శార్దూలాలు, రెండు చంపకమాలలు

(4) రెండు చంపకమాలలు, మూడు ఉత్పల మాలలు